

# సమాజాన్ని మేల్కొలిపేలా కాళీపట్నం రచనలు

## శత జయంత్యుత్సవ సదస్సులో సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీనివాసరావు

**విశాఖపట్నం, న్యూస్‌లీడర్, నవంబర్ 9 :** కాళీపట్నం రామారావు సాహిత్యంలో కథలు, పాటలు, కవితలు అన్నీ ఉంటాయని సాహిత్య అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు అన్నారు. కథా రచయిత కాళీపట్నం రామారావు శత జయంత్యుత్సవ సదస్సులో ఆయన స్వాగతోపన్యాసం చేశారు. కథలు చెప్పడం మానవ చరిత్రలో భాగమని, అదే రామారావు పాటించారన్నారు. విద్యార్థి దశనుంచే కథలు రాయడం ప్రారంభించారని గుర్తుచేశారు. కథలు, పాటలు, కవితలు ఈ మూడింటిలో రామారావు ప్రావీణ్యం సాధించారన్నారు. సమకాలీన రచయితలను ఆయన సుపరిచితులన్నారు. మధ్యవర్తులను అలా చేసుకొని పేదలను ఏ విధంగా దోచుకుంటున్నారో తన రచనలలో వెల్లడించిన వారిలో గురజాడ తర్వాత రామారావు అని చెప్పవచ్చన్నారు. 1970 నాటికి రామారావు సాహిత్యం యజ్ఞం కథ వంటి ఉండను, ప్రజలను ఒకే రకంగా ప్రభావితం చేసిందన్నారు. యజ్ఞం కథ సినిమాగా కూడా వచ్చిందని గుర్తుచేశారు. సామాన్య ప్రజల కష్టనష్టాలు గుర్తించి సామాజిక సాహిత్యం ద్వారా సమాజానికి మేలు చేయాలని భావించారన్నారు. జీవితాంతం వారు ప్రజా ప్రయోజనాల కోసం రచనలు చేశారన్నారు. భారతదేశంలో కథల కోసం కాళీపట్నం రామారావు లాగా ఎవరూ కృషి చేయలేదని కొనియాడారు. యువ రచయితలను ఆయన అద్భుతంగా నిలిపారన్నారు. నేటితరం రచయితలు ఆయన ఆదర్శంగా తీసుకొని ప్రజా సంక్షేమం కోసం కథలు రాయడమే ఆయనకు అందించే ఘనమైన నివాళి అన్నారు. ముందుగా ఆయన కాళీపట్నం రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు ర్పించారు.